జాతీయ సేవారత్న అవార్డుకు సతీశ్

ఆహ్వాన పత్రిక అందుకుంటున్న ఇనుముల సతీశ్

మంథని, ఫిబ్రవరి 29: మంథనికి చెందిన ఇనుముల సతీశ్ జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అవార్డు సెలెక్షన్ కమిటీ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వానం పత్రాన్ని సతీశ్‌కు గురువారం అందజేశారు. మంథనికి చెందిన సంఘ సేవకులు, మాజీ జర్నలిస్టు, లాయర్, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు, సతీశ్‌కు 3న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ కాన్ఫరెన్స్‌లో అవార్డును అందజేయనున్నారు. ఇక్కడ మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి, కాంట్రాక్టర్ ముస్కుల లోకెందర్‌రెడ్డి ఉన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మంథని రూరల్, ఫిబ్రవరి 29: లోన్ యాప్, లాటరీ, పార్ట్ టైం జాబ్స్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డ్స్ అప్డేట్, ఆధార్ కార్డు లింకేజీ పేరుతో మెసేజెస్, ఓటీపీలు రాగానే ఆశపడి ఓపెన్ చేసి మోసపోవద్దని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ సూచించారు. గురువారం మండలంలోని ఖానాపూర్ లో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత, ఫుర్ ఫుర్ కేసీసీ అభియాన్ అవహగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గూగుల్‌లో లోన్స్ యాప్స్ కోసం సెర్చ్ చేయవద్దన్నారు. సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరాలు చేస్తారని, డెబిట్, క్రెడిట్ కార్డులు ఉపయోగించేటప్పుడు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతీ ఒక్క రైతుకు పంట రుణం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నగదు రహిత లావాదేవీలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. ఇక్కడ నాయకులు సేమంతుల ఓదెలు, దొరగొర్ల శ్రీనివాస్ ఉన్నారు.

తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని..

మాజీ మహిళా హోంగార్డు పద్మ ఆమరణ దీక్ష

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 29: పట్టణంలోని విఠల్‌నగర్‌కు చెందిన మామిడి పద్మ అనే మాజీ హోంగార్డు ఉద్యోగంలోకి తిరిగి తీసుకోవాలని గురువారం 'ఖని' ప్రధానచౌరస్తాలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టింది. కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనతో ప్రభుత్వాన్ని వేడుకున్న పద్మ తన కుటుంబ ఆర్థిక పరిస్థితి, అనారోగ్యం దృష్ట్యా పోలీసు అధికారులు దయతలచి ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నది.

నిరాహార దీక్ష చేస్తున్న మామిడి పద్మ

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
CHANGE OF NAME
★I, RAKAM DAMODER, S/o. Rakam Narsaiah, R/o. 9-7-252, Vittal Nagar, Post Godavarikhani, Ramagundam, Peddapalli-505 214. Changed My Name as "RAKAM DAMODAR".
NT-328051
★I, MARAM THIRUPATHI, S/o. Kistaiah, R/o. 4-99, Julapalli, Peddapalli, TS, have Changed My Name as MARAM THIRUPATHI YADAV, S/o. Kistaiah.
NT-328051
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అధునాతన యంత్రాలను వినియోగించాలి

రామగిరి ఫిబ్రవరి 29: సింగరేణిలో అధునాతన యంత్రాలను వినియోగించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్‌నాయక్ సూచించారు. గురువారం ఆయన ఆర్జీ-3, ఏపీఏ ఏరియా ఓసీపీ - 2 ఉపరితల గనిలో రూ. 24 కోట్లతో కొనుగోలు చేసిన రెండు ప్రైమరీ కోల్ సైజర్స్ యంత్రాలు, ఏప్రిలో 3 సీమ్ డెవలప్‌మెంట్ కోసం పంచ్ ఎంట్రీల పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో అతిపెద్ద భూగర్భగని అడ్రియాల లాంగ్‌వాల్, ఉపరితల గనుల్లో ఆధునిక యంత్రాలను వినియోగించాలని కోరారు. కార్మికులు వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 77 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికతో ముందుకెళ్లాలని ఆయన కోరారు.

'సోలార్' పనులను పూర్తి చేయండి

● సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డీ.సత్యనారాయణ

రామగిరి, ఫిబ్రవరి 29: సింగరేణి ఆర్జీ-1 ఏరియా ఓపెన్‌కాస్టు-1 గని డంపుపై ఏర్పాటు చేస్తున్న 22 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆ సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ఎం) డీ.సత్యనారాయణ సూచించారు. గురువారం సౌర విద్యుత్ కేంద్రం పనుల పురోగతిని పరిశీలించారు. జీఎం కార్యాలయం వద్ద ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, సోలార్ జీఎం జానకీరామ్‌తోపాటు సంబంధిత అధికారులతో, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ 22 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న సౌర విద్యుత్ కేంద్రం పనులు మే 15వరకు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ ఎలీషా, పీవో రాధాకృష్ణ, డీజీఎం ఎర్రన్న, ప్రాజెక్టు ఇంజినీర్ శ్రీనివాస్, మేనేజర్ హరిజన్, కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ

యంత్రాల పని గంటలు పెంచాలి

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 29: భారీ యంత్రాల పని గంటలను పెంచాలని సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డీ. సత్యనారాయణ రావు సూచించారు. గురువారం ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1 ప్రాజెక్టులో కొనుగోలు చేసిన టైర్ లోడర్‌కు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. రూ. 4.83కోట్లతో కొనుగోలు చేసిన 6.4 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన లోడరు బొగ్గు ఉత్పత్తిలో కీలకమన్నారు. కార్మికులు రక్షణతో కూడిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. యంత్రాల మరమ్మతుపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇక్కడ జీఎం ఎన్. సుధాకర్‌రావు, సోలార్ జీఎం జానకీరాం, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, ఏఐటీయూసీ డీటీ రావు, ఇంజినీర్ ఏలీషా, ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, వర్క్‌షాప్ ఇంచార్జీ జీవీ సత్యనారాయణ ఉన్నారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం

ధర్మారంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి వస్తున్న విద్యార్థినులు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 29: పెద్దపల్లి జిల్లాలో గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు విద్యార్థులు తెలుగు, హిందీ, ఉర్దూ, అరబిక్ ద్వితీయ శ్రేణి భాషల పరీక్షను రాసిన ట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి డీ కల్పన తెలిపారు. జిల్లావ్యాప్తంగా జనరల్, ఒకేషనల్ కోర్సుల్లో 5188 మంది విద్యార్థులకు 5051 మంది పరీక్ష హాజరు కాగా, 137 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు శాతం 97.35 నమోదైనట్లు తెలిపారు. జనరల్ కోర్సులో 4043 మంది పరీక్ష రాయగా, ఒకేషనల్ కోర్సులో 1008 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఆమె వివరించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెంటర్‌లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న ఒక విద్యార్థిని డిబార్ చేసినట్లు వెల్లడించారు.

జూలపల్లి, ఫిబ్రవరి 29: జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జూలపల్లి కళాశాల, పెద్దాపూర్‌లోని ఆదర్శ పాఠశాల, తేలుకుంటలోని కస్తూర్బా పాఠశాల నుంచి 311 మంది విద్యార్థుల్లో ఇద్దరు పరీక్షలకు హాజరు కాలేదని చీఫ్ సూపరిండెంట్ సుధాకర్, డీఈ రాజేందర్ వెల్లడించారు.

కమాన్‌పూర్, ఫిబ్రవరి 29: గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 62 మంది విద్యార్థులకు గానూ 60 మంది హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరైనట్లు సెంటర్ ఇన్‌చార్జి వెల్లడించారు.

ధర్మారం,ఫిబ్రవరి29:ధర్మారంలో ఇంటర్ సెకండీయర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీ కేంద్రంలో 327 మంది విద్యార్థులకు గాను 325 మంది హాజరుకాగా, ఇద్దరు గైర్హాజరయ్యారని కేంద్రం చీఫ్ సూపరిండెంట్ కరుణాకర్ తెలిపారు. మోడల్ జూనియర్ కాలేజీలో 287 మంది విద్యార్థులకు గాను 283 మంది హాజరు కాగా నలుగురు పరీక్ష రాయలేదని కేంద్రం చీఫ్ సూపరిండెంట్ మన్నె దీన తెలిపారు.

సీవోడీలోకి టీఎస్టీపీపీ యూనిట్-2

జ్యోతినగర్, ఫిబ్రవరి 29: రామగుండం ఎన్టీపీసీలో ఫేస్-1 కింద చేపట్టిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులో 800 మెగావాట్ల రెండో యూనిట్ విద్యుత్‌కు కమర్షియల్ ఆపరేషన్ డిక్లరేషన్(సీవోడీ) లభించింది. ఈ మేరకు గురువారం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ పవర్ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకటన జారీ చేసింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం.. పూర్తిగా రాష్ట్ర అవసరాల కోసం 4వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును రామగుండంలోని ఎన్టీపీసీలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఫేస్-1 కింద 1600 మెగావాట్ల (800 x 2) సామర్థ్యంతో రెండు యూనిట్లను ఆల్ట్రా సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ఏర్పాటు చేసింది. గతేడాది ఒకటో యూనిట్ విద్యుత్ అందుబాటులోకి వచ్చి మార్కెట్‌లోకి వెళ్లగా, తాజాగా 800 మెగావాట్ల రెండో యూనిట్‌ను ఇటీవలే ఉత్పత్తిలోకి తెచ్చింది. ఈ నెల (ఫిబ్రవరి)11న ట్రయల్ రన్ సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించి, విద్యుత్ కమర్షయల్ కోసం నివేదించింది. ఈ క్రమంలో గురువారం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చీఫ్ ఇంజినీర్ జేఎన్ ప్రసాద్ సీవోడీ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. అర్ధరాత్రి 12 గంటల నుంచే విద్యుత్ కమర్షియల్‌గా మారనున్నదని రామగుండం ఎన్టీపీసీ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది.

ఎన్టీసీపీ సోలార్ ప్లాంట్‌కు ఎనర్జీ అవార్డు

చండీఘర్‌లో అవార్డు అందుకుంటున్న ఎన్టీపీసీ ఆర్ఈ జీఎం అనిల్‌కుమార్

జ్యోతినగర్, ఫిబ్రవరి 29: ఎన్టీపీసీలోని 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌కు సస్టెయినబుల్ అండ్ రెసిలెంట్ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవార్డు లభించింది. గురువారం చండీఘర్‌లో హర్యానా రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, ఎలెట్స్ టెక్నో మీడియా ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ జాతీయ ఇంధన సదస్సులో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటు ప్రతిభకు గాను ఈ పురస్కారం దక్కింది. హర్యానా పవర్ మినిస్ట్రీ, ఎంఎన్ఆర్ఈ, జైల్స్ ఎస్‌హెచ్ రంజిత్ సింగ్, చండీఘర్ బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ కరోలిన్ రోవెట్ చేతుల మీదుగా రామగుండం ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ జీఎం వేముల అనిల్‌కుమార్ అవార్డును అందుకున్నారు.

యూనియన్ డైరీ ఆవిష్కరణ

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 29: రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535), 2024 నూతన డైరీని బీ థర్మల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ పీ విజేందర్ కేంద్రం పరిపాలన భవన్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రామగుండం రీజినల్ కార్యదర్శి ఏ కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మోయిజ్‌పాషను ఎస్ఈ సన్మానించారు. ఇక్కడ విద్యుత్ కేంద్రం డివిజనల్ ఇంజినీర్లు బాలక్రిష్ణన్, సూర్యనారాయణరెడ్డి, ఏఏవో అనిత, పీవో ఇస్మాయిల్‌ఖాన్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం కుమారస్వామి, ఉపాధ్యక్షుడు అబ్దుల్ తఖీ, నేతలు సమియొద్దీన్, యూనిసుద్దీన్, భద్రుద్దీన్, వెంకటయ్య, రాయలింగు, మజీద్, బీ సత్తయ్య, రవిచందర్, వీ స్వామి, సరేందర్, రాజేందర్, దుర్గయ్య, ఆసీఫ్, జ్ఞానశేఖర్, జాఫర్‌ఖాన్, పీ వెంకటస్వామి, ముజాఫర్, పీ సాలమ్మ, ఎస్ లక్ష్మి, శివరాత్రి లక్ష్మి, కే సరోజన, డీ శకుంతల ఉన్నారు.

సులభ పద్ధతిలో బోధించాలి : డీఈవో

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 29: విద్యార్థులకు సులభపద్ధతిలో బోధించాలని డీఈవో డీ మాధవి ఉపాధ్యాయులకు సూచించారు. పెద్దపల్లి జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో గురువారం సైన్స్ అకాడమీ (హైదరాబాద్), టెక్ మహీంద్రా సహకారంతో ఐదు రోజుల పాటు శిక్షణ పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సైన్స్ కిట్లు పంపిణీ చేశారు. డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైన్స్ కిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పీఎం షేక్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ సైన్స్ అకాడమీ ప్రతినిధి డాక్టర్ రేవతి, అమీర్ అలీ, టీబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ అంజన్‌కుమార్, ఎం నరేశ్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కే సురేంద్ర ప్రసాద్, ఎంటీఎస్ఈ సభ్యులు ఎస్. కృష్ణమోహన మూర్తి ఉన్నారు.

ఉద్యోగాల దందాపై చర్యలు తీసుకోండి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 29: రామగుండం నగర పాలక సంస్థలో 21 మంది యువకులకు ఉద్యోగాలు పెట్టిస్తామని కొందరు నమ్మించి మోసాలకు పాల్పడి రూ.50లక్షల వరకు వసూలు చేశారని, వీరిలో కొందరు కార్పొరేటర్లు, బల్దియా అధికారులు ఉన్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఈ వ్యవహారంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ డిమాండ్ చేశారు. గురువారం బల్దియా కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఆర్‌పీల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గోదావరి వంతెనకు ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఆత్మహత్యలను నివారించాలని కోరారు. కార్పొరేషన్‌లోని టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాలను ప్రక్షాళన చేయాలని కోరారు.

ప్రమాదరహిత బ్లాస్టింగే లక్ష్యం

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 29: సంస్థ బొగ్గు ఉత్పత్తిలో భాగంగా చేపట్టనున్న బ్లాస్టింగులో ప్రమాదాల నివారణే లక్ష్యంగా యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని కార్పొరేట్ సేఫ్టీ జీఎం కే గురువయ్య అన్నారు. గురువారం ఆర్జీ-2లోని సింటార్స్‌లో ఎక్స్‌ప్లోరేషన్ విభాగం అధికారులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. బ్లాస్టింగు చేసేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా సేఫ్టీ మేనేజ్‌మెంటు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

కంటిన్యూస్‌మైనర్ పనితీరు భేష్

సింగరేణి ఆర్జీ-2లోని వకీలుపల్లి గనిలో పని చేస్తున్న కంటిన్యూస్ మైనర్ పనితీరు భేషుగ్గా ఉందని కార్పొరేట్ జీఎం కే గురువయ్య అన్నారు. గురువారం వీకేపీ గనిలోని 3సీమ్ టాప్ సెక్షన్‌లో నడుస్తున్న కంటిన్యూస్‌మైనర్‌ను గనిలోకి దిగి పరిశీలించారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వర్తించాలని ఉద్యోగులకు సూచించారు. అనంతరం రీజియన్ సేఫ్టీ జీఎంగా బాధ్యతలు స్వీకరించిన రఘుకుమార్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ డివిజన్ జీఎం సూర్యనారాయణ, ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఓటూజీఎం బచ్చ రవీందర్, మేనేజర్ రవికిరణ్ ఉన్నారు.

మిషన్ భగీరథ పనుల్లో అపశ్రుతి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 29: జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్‌లో సమీపంలోని వైఎస్ఆర్ నగర్‌లో గురువారం మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. గుంతలు తవ్వుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం ఒక్కసారిగా విరిగిపడ్డది. పక్కనున్న వారు పరుగెత్తి త్రుటిలో తప్పించుకున్నారు. భగీరథ సూపర్‌వైజర్ రాము, ఎలక్ట్రికల్ లైన్‌మెన్ మునిశ్వర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు.

ఆఖరి ఆయకట్టుకు నీరందిండమే లక్ష్యం

ఓదెల, ఫిబ్రవరి 29: ఎస్సారెస్పీ కాల్వ చివరి ఆయకట్టుకు సాగు నీరందించేందుకు ఎమ్మెల్యే విజయరమణారావు కృషి చేస్తున్నారని పొత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి తెలిపారు. గురువారం చొప్పదండి మండలం వెదురుగట్టు టన్నల్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు వస్తుండడంతో సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల రైతుల పంటలకు ఢోకాలేదన్నారు.

సహకార సంఘ సేవలు భేష్

సుల్తానాబాద్ సొసైటీలో మిజోరాం ప్రతినిధి బృందం

సుల్తానాబాద్, ఫిబ్రవరి 29: సుల్తానాబాద్ పీఏసీఎస్ రైతులకు అందిస్తున్న సేవలు భేష్ అని మిజోరాం రాష్ట్ర ఆపెక్స్ బ్యాంక్ ప్రతినిధులు బృందం టీం కో-ఆర్డినేటర్ గ్రేస్ లల్లా మిసీయామి ప్రశంసించారు. బుధవారం సొసైటీని మిజోరాం ప్రతినిధుల బృందం సందర్శించింది. సంఘం తీరుతెన్నులను పరిశీలించారు. సూపర్‌మార్కెట్, వాటర్ ప్లాంట్ నిర్వహణ యూరియా, క్రాప్, ఎల్‌టీలోన్లు, సంఘం అడిట్ విధానం గురించి వారికి వివరించారు. ఇక్కడ అందుతున్న సేవలను అద్భుతమని కొనియాడారు. సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేస్తామని చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ వివరించారు. పీఏసీఎస్ డీవో సత్యనారాయణ, జీఎం ప్రభాకర్‌రెడ్డి, కేడీసీసీబీ సూపర్‌వైజర్ సాగర్‌రెడ్డి, సీఈవో బురుగు సంతోష్, డైరెక్టర్ పోచమల్లమ్మ, శ్యామ్‌సుందర్, అరెపల్లి రాజు పాల్గొన్నారు.

'మదర్ థెరిస్సా'లో వార్షికోత్సవ హంగామా

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 29 : మండలంలోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం పాలిటెక్నిక్ డిప్లొమా ఇంజినీరింగ్ విద్యార్థుల 'వైబ్రేషన్స్ ద స్పిరిట్ ఆఫ్ ఎంటీ ఈసీ పేరున నిర్వహించిన వార్షికోత్సవం ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే 2023-24 ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఇక్కడ వివిధ విభాగధిపతులు ఇజాజ్‌ఖాన్,అనిల్ అర్షియా, భరత్, శ్రీధర్, ఏవో పవన్‌కుమార్ ఉన్నారు.

పెద్దపల్లి రూరల్: మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

విశ్వభారతిలో వీడ్కోలు వేడుక

జ్యోతినగర్, ఫిబ్రవరి 29: ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యాసంస్థల్లో గురువారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం యాజమాన్యం, ఉపాధ్యాయులు వినయ్‌కుమార్‌కు వాషింగ్ మిషన్, కుమారికి బంగారు రింగ్, మధుకర్‌కు బంగారు రింగ్‌ను ప్రదానం చేశారు. ఇక్కడ విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, సెయింట్ జోసెఫ్, నవోదయ స్కూల్స్ హెచ్ఎం తిరుపతి గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, ట్రస్మా నేతలు అంజారెడ్డి, సమ్మరావు, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ధర్మారం:పత్తిపాకలో సమావేశమైన అధికారులు

కాల్వశ్రీరాంపూర్: పెగడపల్లిలో మాట్లాడుతున్న తహసీల్దార్ జాహెద్‌పాషా

'కులమతాలకతీతంగా జీవించాలి'

ధర్మారం, ఫిబ్రవరి 29: మండంలోని పత్తిపాకలో గురువారం అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ రజిత, ఎస్ఐ సత్యనారాయణ,ఆర్ఐ అంజయ్య, నంది మేడారం ఎస్సీ వసతి గృహ అధికారి సంపత్ కుమార్,ఎంపీవో రమేశ్, పత్తిపాక ప్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులందరూ కులమతాల కతీతంగా జీవించాలని ఉద్బోధించారు. ఇక్కడ మాదిగ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సుంచు మల్లేశ, జిల్లా కోకన్వీనర్ పెర్క బాణేశ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాంపెల్లి జీవన్, ఏదుల్ల అంజయ్య ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి29: మండలంలోని మంగపేటలో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ జాహెద్‌పాషా మాట్లాడుతూ దళితులను చిన్నచూపు చూడకుండా, అందరు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఎంపీడీవో రాంమోహనాచారి, ఎస్ఐ ఓంకార్‌యాదవ్, ఎంఈవో రాజయ్య, గిర్దావర్ ఉదయశ్రీ ఉన్నారు.

సుల్తానాబాద్‌రూరల్, ఫిబ్రవరి 29: మండలంలోని భూపతిపూర్ తెలంగాణ అంబేద్కర్ భవనం ఆవరణలో గురువారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. తహసీల్దార్ మధూసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్వదర్శన్‌రావు హాజరై దళితులకు హక్కులపై అవగాహన కల్పించారు. అంటరానితం పాటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ ప్రత్యేకాధికారి ఆశోక్‌కుమార్, నేతలు పొచంపల్లి పొచమల్లు, ఎర్రం రమణరెడ్డి, కవ్వంపల్లి తిరుపతి, సంకనపల్లి లక్ష్మణ్, శంకర్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జూలపల్లి, ఫిబ్రవరి 29: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి సూచించారు. కుమ్మరికుంటలోని మాల సంఘం సామాజిక భవనంలో గురువారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ, కులవివక్ష రహిత సమాజాన్ని నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, తాసిల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో పద్మజ, మండ